నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- నిధుల ప్రొసీడింగ్ పత్రం అందజేత

మదర్సా నిర్వాహకుడికి ప్రొసీడింగ్ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, డిసెంబర్ 25: నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని గంగంపేటలో గల మదర్సా తజిబ్ ఉల్ బనాతా ఉర్దూ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కేశవ్ సురేశ్ రెడ్డి రూ. 2.75 లక్షలు మంజూరు చేశారు. కాగా, నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని ఎమ్మెల్యే బుధవారం మదర్సా నిర్వాహకుడు మౌళానా మజర్ ఖాస్మీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. కాగా, నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు మదర్సా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, మైనార్టీ నాయకులు అతిక్, వాసిక్ ఉర్ రహ్మాన్, అమేర్, అస్లాం, ముక్రం మీర్జా తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టవర్ సర్కిల్: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

కొడిమ్యాల: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ధర్మపురి/సారంగాపూర్/మల్లాపూర్/వెల్గటూర్/పెగడపల్లి/మారుతీనగర్/కోరుట్ల/ కథలాపూర్/జగిత్యాల రూరల్/టవర్ సర్కిల్/మేడిపల్లి, డిసెంబర్ 25: జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కాగా, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో నాయకులు మసర్తి రమేశ్, సొల్లు సురేందర్, కొండ్ర రాంచందర్ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, నర్సింహారెడ్డి, కరబూజ మల్లేశం, ఆశాది రాజం, బాస మల్లన్న, ఆశాది హరీశ్, బేర మహేశ్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని కార్మెల్ చర్చితో పాటు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇక్కడ పాస్టర్ అపోస్తల్, తదితరులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని పెంతెకోస్తు చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేటలోని గాస్పెల్ చర్చిలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై కేక్ కట్ చేసి, క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎండపల్లి మండలం కొత్తపేటలోని చర్చికి జీరెడ్డి మహేందర్‌రెడ్డి 50 కుర్చీలు అందజేశారు. పైడిపల్లి, పడకల్, సంకెనపల్లి చర్చిలకు కేక్ అందజేసి, వేడుకలకు హాజరయ్యారు. పెగడపల్లిలోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో నాయకులు బుర్ర రాములుగౌడ్, ఒరుగల శ్రీనివాస్‌యాదవ్, విజయభాస్కర్, ప్రశాంత్, మల్లారెడ్డి, తిరుపతి, అంజయ్య, రాజు, విష్ణు, సత్తిరెడ్డి, అనిల్‌గౌడ్, వంశీ, ఎల్లయ్య, కిషన్, సుధీర్, మహేందర్, కృష్ణహరి, వినోద్ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఇమ్మానియేల్ చర్చిలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్ యాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, జేడీ సుమన్, నాయకులు రవీందర్‌రెడ్డి, రంజిత్ రెడ్డి, సాయిరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో నాయకులు కృష్ణారావు, గంగాధర్, నాగభూషణం, ప్రభాకర్, భూమారెడ్డి, పాస్టర్లు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం భూషణరావుపేట, కథలాపూర్, తాండ్యాల గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు గసికంటి సామ్యేల్, కిషన్, పాలెపు రాజేశ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లెలో గల యేసురక్తం గార్డెన్స్‌లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ కొలగాని ప్రేమలత-సత్యం, కౌన్సిలర్ బొడ్ల జగదీశ్, నాయకుడు భిక్షపతి, పాస్టర్లు లాజరస్, ఫ్రాన్సిస్, స్వీటీ పౌల్, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని మిషన్ కాంపౌండ్, దరూర్ క్యాంపు, గోవిందుపల్లె, చింతకుంట చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నాయకుడు తాటిపర్తి రాంచంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకల్లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లోని చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులకు జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్ రావు, మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని బేతేల్ బిలీవర్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజన్‌సింగరావు, నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి, బర్ల లింగయ్య, అంజాగౌడ్, శంకర్ గౌడ్, గాజుల అజయ్‌గౌడ్, తిరుమలేశ్, భరత్, చంద్రమోహన్, మల్యాల సీఐ రవి, ఎస్ఐ సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టవర్ సర్కిల్: చిన్నారికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

పెగడపల్లి: మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో చిన్నారులతో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★భూక్య మహేష్, S/o. భూక్య రామోజీ, గ్రా|| దేవునిగుట్ట తండా, మం|| ఎల్లారెడ్డిపేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా పాస్‌పోర్టు నెం. K2584459 దేవునిగుట్ట తండా నుండి గొల్లపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర|| 96181 29910.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కథలాపూర్: నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, పార్టీ నాయకులు

వివాహ వేడుకకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతల హాజరు

కథలాపూర్, డిసెంబర్ 25: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సబ్బని గంగు కూతురు వివాహం బుధవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జగిత్యాలలో గంభీర్‌పూర్ బీఆర్ఎస్ నేత ఎగ్యారపు లింబాద్రి వివాహ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు తుల ఉమ, చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు తుల రాజేందర్‌రావు, అజిత్‌రావు, ప్రకాశ్‌చారి, మామిడి పెల్లి రవి, గడ్డం భూమారెడ్డి, గండ్ర కిరణ్‌రావు, శంకర్, నాగేశ్వర్‌రావు, దేవేందర్‌రెడ్డి, నరేశ్, సాయన్న, రామాంజనేయులు, సంధ్యారాణి, విజయ, లావణ్య, ప్రభ తదితరులున్నారు.

మేడిపల్లి, డిసెంబర్ 25: భీమారం మండలం పసునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమేశ్ నాయక్ సోదరి వివాహం బుధవారం జరిగింది. వివాహ వేడుకకు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, రాజరెడ్డి, కాచర్ల సురేశ్, చెన్నమనేని అజిత్‌రావు, గాజోజి చారి, గండ్ర సురేందర్‌రావు, గంగాధర్ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 25: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ కోరారు. జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో బుధవారం యూటీఎఫ్ మహా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తిరుకోవెల శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శిగా అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్, అయిటి సుశీల, కోశాధికారిగా ఒజ్జా శ్రీనివాస్, కార్యదర్శులుగా పీవీ ప్రసాద్, గడ్డల శ్రీధర్, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, గాదె శ్రీనివాసరావు, కొండపాక స్వర్ణలత, తులసి, ఆగమయ్య, ఎండీ ఖలీద్, పాషా, ఎనుగందుల గోపి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా దాసరి జయంత్, సభ్యులుగా ఎస్ శ్రీనివాస్, బొల్లు శంకర్, గణేశ్, మహిళా కమిటీ సభ్యులుగా ఉషకోల శోభారాణి, స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్‌గా అనంతుల రవికుమార్, సాంస్కృతిక కమిటీ సభ్యుడిగా గడ్డల దామోదర్ ఎన్నికయ్యారు.

విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ రావు

విద్యార్థులకు అభినందన

జగిత్యాల, డిసెంబర్ 25: సీఎం కప్ పోటీల్లో భాగంగా పట్టణంలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థులు మణిదీపిక, మైత్రీ, కీర్తన, శరణ్య, హిమబిందు, జాగృతి, హంసిని రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అలాగే, రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అద్నాన్ రహీం, శ్రీనిధి, కిక్ బాక్సింగ్ పోటీలకు మహేందర్, జయ్యన్, వేదంత్, సఫ్వాన్ అలీ, రిశ్వంత్, వినీత, హర్షిణి ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సెలింగ్

కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తున్న అధికారులు

జగిత్యాల, డిసెంబర్ 25: తల్లిదండ్రులను ఆదరించని కొడుకులు, కూతుళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్ చేయడంతో వారు తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చూసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయ కౌన్సెలింగ్ కేంద్రానికి బుధవారం కొడుకులు, కోడళ్లను తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్ రావు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో రైతు మృతి

సారంగాపూర్, డిసెంబర్ 25: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన తిర్రి రాజన్న(60) బుధవారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. తిర్రి రాజన్న నారుమడికి నీళ్లు పెట్టేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి వివరాలు సేకరించారు. రాజన్న భార్య దేవక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ గజేందర్ తెలిపారు.

కేక్ కట్ చేయించి.. అభిమానం చాటి

కేక్ కట్ చేస్తున్న ఉమ్మడి కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

మేడిపల్లి, డిసెంబర్ 25: మండల కేంద్రంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ జన్మదిన వేడుకలను నిర్వహించారు. తుల ఉమ-రాజేందర్‌రావు దంపతులతో కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ద్యావనపల్లి అభిలాష్, నాంచారి స్వప్న, రాజేందర్, మాజీ ఎంపీటీసీలు అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్, ఎండీ అజీమొద్దీన్, బూస రాకేశ్, పంజరి శివకుమార్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి చేయూత

జగిత్యాల, డిసెంబర్ 25: పెంబట్ల-కోనాపూర్ గ్రామానికి చెందిన అంకం భూమయ్య-పద్మ దంపతుల కూతురు దివ్య వివాహం నిశ్చయమైంది. కాగా, శ్రీభక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు బుధవారం రూ. 10 వేల నగదు అందజేశారు. అలాగే, కస్తూరి శశిధర్ పెండ్లిపట్టు చీర అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకుడు ఆకుబత్తిని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

4408 క్వింటాళ్ల సన్న వడ్లు కొనుగోలు

పెగడపల్లి, డిసెంబర్ 25: మండలంలో వానకాలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాల ద్వారా 4408 క్వింటాళ్ల సన్న వడ్లు కొనుగోలు చేసినట్లు ఐకేపీ ఏపీఎం సమత తెలిపారు. అలాగే, 8 కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న, దొడ్డు రకం కలిపి మొత్తం 49258 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

పెద్దాపూర్ గురుకులం ప్రిన్సిపాల్‌గా మహిపాల్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 25: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌గా మహిపాల్‌రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు తెలంగాణ గురుకులాల సొసైటీ కార్యదర్శి రమణకుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, ప్రిన్సిపాల్ మాధవీలత సస్పెండైన విషయం తెలిసిందే. వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న మహిపాల్‌రెడ్డిని ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వైభవంగా అయ్యప్ప పడి పూజ



అయ్యప్ప పడి పూజకు హాజరైన బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, డిసెంబర్ 25: భీమారం మండలం మన్నెగూడెంలోని పల్లగుట్టపై బుధవారం అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జూడో పోటీలకు స్పందన

కొత్తపల్లి, డిసెంబర్ 25: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో మానేరు విద్యా సంస్థల సౌజన్యంతో బుధవారం కరీంనగర్ (మంకమ్మతోట)లోని సాయి మానేరు పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో సబ్ జూనియర్స్, కెడెట్స్ బాలబాలికల ఎంపిక పోటీలకు స్పందన వచ్చింది. జిల్లా నలుమూలల నుంచి సుమారు 120 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను మానేరు విద్యాసంస్థల అధినేత, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ఉపాధ్యక్షుడు కడారి అనంతరెడ్డి, తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో జూడో పోటీలకు మానేరు విద్యా సంస్థలు నిలయంగా మారాయన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను ఈ నెల 29, 30 తేదీల్లో కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

గీత కార్మికుడిని ఆదుకోవాలి

కోరుట్ల రూరల్, డిసెంబర్ 25: మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన తుపాకుల స్వామిగౌడ్ ఈనెల 16న తాటి చెట్టుపై నుంచి కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్వామిగౌడ్‌ను బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రామాగౌడ్ పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నేరెళ్ల సుభాష్‌గౌడ్, రాజలింగంగౌడ్, కాశగౌడ్, ప్రకాశ్‌గౌడ్, రాజగంగారాం పాల్గొన్నారు.

షష్ఠి మల్లన్న జాతర

గొల్లపల్లి, డిసెంబర్ 25: మల్లన్నపేటలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభంగా జరుగుతున్నాయి. బోనాలు వండి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. స్వామి వారికి పట్నాలు వేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం స్వామి వారిని సుమారు 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం, పట్నాల టికెట్ల విక్రయం ద్వారా స్వామి వారికి రూ. 40,680 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య, ఈవో విక్రమ్ తెలిపారు. ఎస్ఐ సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, డిసెంబర్ 25: పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో బుధవారం అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం ఆహ్వాన కరపత్రాలను ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఇక్కడ సంఘం ప్రతినిధులు హరికృష్ణ, జగన్, శ్రీనివాస్, భాస్కర్, తదితరులున్నారు.

హామీలను అమలు చేయాలి

జగిత్యాల, డిసెంబర్ 25: ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ కోరారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు 010 పద్దు ట్రెజరర్ ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీన బ్యాంక్ ఖాతాలో జమ చేయాలన్నారు. ఈనెల 27, 28వ తేదీల్లో జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో చేపట్టే టోకెన్ సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

కోరుట్ల, డిసెంబర్ 25: సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో బుధవారం జరిగిన ఎస్టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీయూ నాయకులు సాయికుమార్, మహేశ్, రాజ్‌కిరణ్, రాజశేఖర్, అకీల్ అహ్మద్, రవూఫ్ పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడిగా సంతోష్

మల్లాపూర్, డిసెంబర్ 25: మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడిగా రాఘవపేట గ్రామానికి చెందిన తోట సంతోష్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, గ్రామాల్లో మున్నూరుకాపు సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మండపం నిర్మాణ పనులకు భూమిపూజ

మల్యాల, డిసెంబర్ 25: మండలంలోని రామన్నపేట గ్రామంలో దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనకు శాశ్వత మండపం నిర్మాణ పనులకు గ్రామాభివృద్ధి కమిటీ, సువర్ణ దుర్గా సేవాసమితి సభ్యులు బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, మహేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రచయితకు పురస్కారం

మనోహరాచారిని అవార్డుతో సత్కరిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల, డిసెంబర్ 25: పట్టణానికి చెందిన కవి, రచయిత కటుకోజ్వల మనోహరాచారి కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ నవలా పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ అంపశయ్య నవీన్ పుట్టిన రోజును పురస్కరించుకొని అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మనోహరాచారి రచించిన అనామకుడు నవలను పురస్కారానికి ఎంపిక చేశారు. వరంగల్‌లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆడిటోరియం ఆవరణలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పురస్కారంతో పాటు నగదు, ప్రశంసా పత్రాన్ని నిర్వాహకులు అందజేశారు. పురస్కార గ్రహీతకు ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్‌తో పాటు సాహితీవేత్త గిరిజా మనోహర్ బాబు, కాకతీయ కళాశాల ప్రొఫెసర్ మిట్టపల్లి రాజేశ్వర్, కార్యదర్శి స్వప్న, పలువురు సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు.

ధ్యాన మందిరం నిర్మాణ పనులకు భూమి పూజ

జగిత్యాల, డిసెంబర్ 25: జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ధ్యాన మందిరం నిర్మాణానికి టీటీడీ రూ.10 లక్షలు మంజూరు చేయగా, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ భూమి పూజ చేశారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్